అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 24 ఆగస్టు 2023
1

సోషల్ మీడియా ద్వారా ఆరోపణలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్రత్ సుజాతపై సోషల్ మీడియా ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గండ్రత్ సంతోష్(అలియాస్ సతీష్) అనే వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా ద్వారా నిర్ధారణ లేని దూషణలు చేస్తు ప్రజల్లో సుజాతపై ఉన్న ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని అన్నారు. వెంటనే గండ్రత్ సంతోష్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వన్‌టౌన్ సిఐ సత్యనారాయణకు ఫిర్యాదును అందజేశారు. మాజీ ఎంపిటిసి ఆరె పొచ్చన్న, మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్, సారంగరావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, జైనథ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్కి గంగన్న, కన్య ప్రభాకర్ ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న మండల యువకుడు



నవతెలంగాణ - జైనూర్

మండల కేంద్రానికి చెందిన షేక్ సమీర్ ఎంబీబీఎస్‌లో సీటు దక్కించుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన నీట్‌లో పేద కుటుంబానికి చెందిన షేక్ సమీర్ 453 మార్కులు సాధించాడు. హైదరాబాద్‌లోని అయాన్ మెడికల్ కళాశాలలో సీటు సాధించడంతో పలువురు అభినందించారు.

ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి

- నెలవారి సమీక్షంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సత్సంబంధాలను పెంచుకోవాలని ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది ద్వారా నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలని, రానున్న ఎన్నికల దృష్ట్యా సిబ్బంది ఎల్లవేళలా పోలీస్‌స్టేషన్‌లో అప్రమత్తంగా ఉండి విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో బాల్యవివాహాలు మహిళలు, చిన్న పిల్లల అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, యువతకు చదువుపై ఆసక్తి కలిగేలా ఉన్నత చదువులను అభ్యసించేలా ప్రోత్సహించేలా చైతన్య పరచాలని సూచించారు. జూన్ జూలై మాసాలలో 16 వర్టికల్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది పోలీసు అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ప్రతినెల తమకు కేటాయించిన విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు తప్పకుండా ప్రశంసా పత్రాలను అందజేసి నగదు రివార్డులతో ప్రోత్సహించాలని తెలిపారు. గత నెల ఉట్నూర్ సబ్ డివిజన్‌లో నమోదైన కేసుల వివరాలు, దీర్ఘకాలికంగా ఉన్న కేసుల వివరాలను త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీటు అందజేయాలని సూచించారు. సమావేశంలో ఉట్నూర్ డీఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐలు ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, రామకృష్ణ, సీసీ దుర్గం శ్రీనివాస్, ఉట్నూర్ సబ్ డివిజన్ ఎస్సైలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టాఫీసుల ద్వారా సీఎం కేసీఆర్‌కు లేఖలు

నవతెలంగాణ - జైనూర్

సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కల్పించి ఉద్యోగభద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ తుకారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోస్టాఫీసు ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు సమగ్ర శిక్షణ పథకం సంచాలకులు, పాఠశాల విద్యామిషన్ కమిషనర్‌కు పోస్టుకార్డులు పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యతతో పనిచేస్తున్న వారికి భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. టైం స్కేల్ అమలుచేసి హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ నియామకాల్లో వేటేజ్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గిరిజాబాయి, కమలాబాయి, స్పందన, తుకారాం, గంగు, కృష్ణ పాల్గొన్నారు.

బోథ్ : తమను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు బుధవారం ఎంఈఓ కార్యాలయ ఆవరణలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. కెసిఆర్, హరీష్‌రావు, కేటీఆర్‌కు పోస్ట్ కార్డు పంపించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, ఐఇఆర్పి, కేజీబీవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో కార్మికుల నిరసన



నవతెలంగాణ - జైనూర్

జీవో నెంబర్ 60 ప్రకారం భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు సిద్దు అన్నారు. బుధవారం మండలంలోని బూసిమెట్ట గ్రామ సమీపంలోని మిషన్ భగీరథ పంప్‌హౌజ్ వద్ద కార్మికులతో కలిసి చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. మిషన్ భగీరథ కార్మికులకు ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సెప్టెంబర్ రెండో తేదీన సమ్మె మొదలుపెడుతామని తెలిపారు. ఎన్నో కష్టాలతో కుటుంబాలను పోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు ఈశ్వర్, దేవిదాస్, యోగేష్, ప్రసాద్, శ్రీకాంత్, గణేష్, కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

టాస్క్‌పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) పై బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి లక్ష్మీనరసింహం మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ టాస్క్ విభాగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ టాస్క్ విభాగం ద్వారా విద్యార్థులకు కావాల్సిన నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. టాస్క్ రీజనల్ కో ఆర్డినేటర్ జి సాయికుమార్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ విభాగాన్ని ఏర్పాటు చేశామని, దీనిలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ కో ఆర్డినేటర్ టి దత్తాత్రేయ, అధ్యాపకులు డి జనార్ధన్ పాల్గొన్నారు.

ఆదివాసీ యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు

జైనూర్ : మండలంలోని ఆదివాసీ యువతకు పోలీసులు మీకోసం ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ సందీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ యువతకు డ్రైవింగ్ లైసెన్సులను ఇస్తామని తెలిపారు. లైసెన్సు లేనివారు నేరుగా పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ ఫోటోలతో రెండు రోజుల్లో పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వైపు..పుస్కూర్ గ్రూపు చూపు..?

- రామ్మోహన్‌రావుకు టికెట్ నిరాకరణతో మారిన సమీకరణలు
- ఉత్కంఠగా మంచిర్యాల రాజకీయం

నవతెలంగాణ - హాజీపూర్

మంచిర్యాల టికెట్‌పై పలువురు ఆశావాహులు ఆశలు పెట్టుకొని అధిష్టాన పెద్దల చుట్టూ ప్రదక్షణలు చేశారు. బీసీలకే టికెట్ ఇవ్వాలని కొంత మంది నాయకులతో పాటు పుస్కూర్ రామ్మోహన్‌రావు సైతం అధిష్టానాన్ని కోరారు. జనరల్ స్థానంలో బీసీలకు టికెట్ కేటాయింపుపై అధిష్టానం కూడా ఆచితూచి అడుగేసినట్టు తెలుస్తోంది. వెలమ సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే దివాకర్‌రావును కాదని మరో వెలమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇస్తే బీసీలు పార్టీకి వ్యతిరేకంగా పని చేసే అవకాశం ఉన్నందున ఈ సారి కూడా దివాకర్‌రావుకే టికెట్ దక్కింది. బీసీలలో సెకండ్ క్యాడర్ లేక పోవడం, ఇప్పటికీ ఐక్యతకు రాకపోవడం వంటి కారణాలతో దివాకర్‌రావునే టికెట్ వరించింది.

దివాకర్‌రావుకు కలిసొస్తోంది..

ఎమ్మెల్యే దివాకర్‌రావుకు చాలా కాలంగా పరిస్థితులు కలిసొస్తున్నాయి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవికే బ్రాండ్ అంబాసిడర్ అని పలువురు అంటుంటారు. సర్వేలన్నీ దివాకర్‌కు వ్యతిరేకంగా ఉన్నా ఇంకో సమర్థమైన వ్యక్తి లేకపోవడం దివాకర్‌రావుకు కలిసి వచ్చింది. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నా కానీ తన మార్క్ అభివృద్ధి చేయకపోవడం, కేవలం ప్రభుత్వ పథకాలనే అమలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. పెద్దగా అవినీతి ఆరోపణలు లేకపోవడం, నిత్యం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ కలియతిరగడం ఆయనకు కలిసొచ్చింది. ప్రత్యర్థి ఎంత బలమైన వ్యక్తి అయినా ఆయనకు కలిసొస్తే ఓటమి తప్పదనే ప్రచారం ఉంది. మెడికల్ కాలేజీని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని దివాకర్‌రావు పట్టుబట్టినా ప్రభుత్వం గుడిపేట్‌లో స్థలం కేటాయించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎమ్మెల్యేపై ఒత్తిడి తేవడంతో ముంపు ప్రాంతమైన సాయికుంటలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఇష్టపడ్డారని, కాని రామ్మోహన్‌రావు మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి గుడిపేట్‌లో ఏర్పాటుకు కృషి చేశారని రామ్మోహన్‌రావు గ్రూపు నాయకులు ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్ వైపు సెకండ్ క్యాడర్ చూపు?

నాలుగు పర్యాయాలు దివాకర్‌రావు ఎమ్మెల్యేగా ఉంటూ నియోజకవర్గంలో సెకండ్ క్యాడర్‌ను ఎదగనియ్యలేదనే ప్రచారం జరుగుతోంది. అందుకనే కొన్ని రోజులుగా బీసీ నాయకులు తమకే టికెట్ కేటాయించాలని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ అవి ఫలించలేదు. కేవలం ఎన్నికల సమయంలోనే బీసీ నాయకులు టికెట్ల కోసం పాకులాడడం, ఆ తర్వాత ఎవరంతటవారు ఉండడంతో ఐక్యత సాధించడం లేదని పలువురు పేర్కొంటునానన్రు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కుర్ రామ్మోహన్‌రావు ఎమ్మెల్యే వ్యతిరేక క్యాడర్‌ను ఏర్పాటు చేసుకొని అడపాదడపా తిరుగుతున్నారు. ఈ సారి మా సారుకే టికెట్ కన్ఫర్మ్ అని ఆయన అనుచరులు మొన్నటి వరకు ప్రచారం చేసుకొచ్చారు. ఆయన స్థానికుడు కాకపోవడం, వెంట పెద్దగా బలమైన నాయకులు లేకపోవడం ప్రతికూలంగా మారింది. సర్వేలో దివాకర్‌రావుకు వ్యతిరేకత వచ్చినప్పటికీ పుస్కురి రామ్మోహన్‌రావు అసలు ఎవరికి తెలియదనే రిపోర్ట్ వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నుండి బలమైన నాయకుడు ప్రేమ్‌సాగర్‌రావు ఉండడం, పుస్కూర్‌కు టికెట్ కేటాయిస్తే ప్రేమ్‌సాగర్ గెలుపు ఈజీ అనే సర్వే రిపోర్ట్ ఆధారంగా దివాకర్‌రావునే టికెట్ వరించిందని పలువురు పేర్కొంటున్నారు. దీంతో పుస్కూర్ గ్రూపు నాయకులు అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. దివాకర్‌రావును ఎదురించి ఈసారి ఆయనకు టికెట్ రాదనే నమ్మకంతో ఉన్న నాయకులు అధిష్టానం నిర్ణయంతో ఏం చేయాలనే డైలామాలో పడ్డారు. రెండు రోజుల క్రితం నాయకులు సమావేశమై దివాకర్‌రావు ఓటమే లక్ష్యంగా బలంగా ఉన్న ప్రేమ్‌సాగర్‌రావుకు మద్దతునివ్వడానికి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాకపోతే కొన్ని ఒప్పందాలు, భవిష్యత్ కార్యాచరణతో చర్చలు జరిపి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది.

> మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ అందరికంటే ముందుగా 115మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. సర్వేలో కొంతమందిపై వ్యతిరేకత ఉన్నా సెకండ్ క్యాడర్ బలంగా లేకపోవడంతో సిట్టింగ్‌లకే టికెట్లు వరించాయి. మొన్నటి వరకు మంచిర్యాల టికెట్‌పై ఫిల్మ్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ పుస్కూర్ రామ్మోహన్‌రావు ఆశలు పెట్టుకున్నారు. కానీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన దివాకర్‌రావు వైపే మొగ్గు చూపింది. దివాకర్‌రావుకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగురవేసిన రామ్మోహన్‌రావు గ్రూపు పునరాలోచనలో పడింది. తమ రాజకీయ భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.



ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆశాల నిరసన
- నిర్మల్‌లో ర్యాలీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్, నిర్మల్

ఆశా వర్కర్లకు పారితోషికాలను పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ఆదిలాబాద్, నిర్మల్‌లో బుధవారం ఆశాలు ఆందోళనకు దిగారు. ఆదిలాబాద్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జ ఆశన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లు చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయించిన అనేక ట్రైనింగులు పొందారన్నారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారని, తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. వీటితోపాటు గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రణ చేయడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. డబ్ల్యూహెచ్‌ఓ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందని, ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నా ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు పని భారం పెరిగిందని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఈ పరిస్థితిలో వచ్చే పారితోషకాలు సరిపోక అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఆశాల పారితోషకాలు రూ.18వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ అధ్యక్ష కార్యదర్శు శోభ, సుజాత, నాయకులు రాధ, లక్ష్మి, జ్యోతి, కాంత, పుష్పలత, రజిత, ఆశా, మాధవి, లత, సురేఖ పాల్గొన్నారు.



నిర్మల్‌లో..

ఆశ వర్కర్ల పారితోషికాలు రూ.18వేలు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుండి పాత కలెక్టర్ కార్యాలయం వరకు ఆశాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆశాలు ప్రతిరోజు ఉదయం 9నుండి సాయంత్రం 5గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ ఆసుపత్రులలో పని చేయాలని ప్రభుత్వం చెబుతోందన్నారు. ఇంత పని చేస్తున్నా కేవలం రూ.9,750 మాత్రమే చెల్లిస్తుందన్నారు. రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని 23 నుంచి సెప్టెంబర్ 11 వరకు డివిజన్ కేంద్రాల్లో ఆశాలు సమ్మె చేస్తారని, సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు పి.గంగామణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్. చంద్రకళ, ఉపాధ్యక్షురాలు విజయభాగ్య, సరిత, ఇంద్రమాల, నంద, జ్యోతి, సులోచన, సుగుణ, వినోద, సిఐటియు నాయకులు భోజన్న పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ సీతారాంనాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాలలో 32ఏళ్లుగా, మైదాన ప్రాంతాలలో 18 ఏళ్లుగా పని చేస్తున్నారని, వీరితో అనేక పనులు చేయించుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదని అన్నారు. వీరికి ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలు చెల్లించాలని, పారితోషికం లేని అదనపు పనులను చేయించరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్, యూనియన్ జిల్లా కార్యదర్శి నగరం పద్మ, ఆశా వర్కర్లు గెడం లక్ష్మి, సరోజ, సరస్వతి, పద్మ, స్వప్న పాల్గొన్నారు.





పద్మశాలీ శంఖారావం పోస్టర్లు విడుదల

నవతెలంగాణ-కాగజ్‌నగర్

వచ్చే నెల మూడో తేదీన హైద్రాబాద్‌లో నిర్వహించే పద్మశాలి శంఖారావం పోస్టర్లను బుధవారం పద్మశాలి సంఘం నాయకులు విడుదల చేశారు. స్థానిక పద్మశాలి భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఛలో హైద్రాబాద్‌కు తరలివచ్చి అక్కడ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు సామల రాజయ్య, అధ్యక్షులు కుడిక్యాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి హనుమాండ్ల కేదారితో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై 5కె రన్



నవతెలంగాణ-నిర్మల్

ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై నిర్వహించిన 5కె రన్‌ను బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు, అధికారులు పాల్గొని ఎన్టీఆర్ స్టేడియం నుండి మంచిర్యాల చౌరస్తా, తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కచ్చితంగా ఓటు వేస్తాను, అది నా బాధ్యత అని ప్రతి ఒక్కరూ నిర్ణయించుకోవాలని సూచించారు. ఓటు విలువ, ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని, వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పేర్కొన్నారు. ఎవరైన ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున కచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాట్ యంత్రాల ద్వారా ఓటు నమోదు చేసే విధానాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా పరిషత్ సిఈఓ సుధీర్, జిల్లా పౌర సంబంధాల అధికారి తిరుమల, డిఈఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్‌లు, కలెక్టరేట్ సిబ్బంది, ఎంపీడీఓ, ఎంపీవోలు పాల్గొన్నారు.

కడెం : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ విలువైన హక్కును తప్పక వినియోగించుకోవాలని తహసీల్దార్ రాజేశ్వరి సూచించారు. బుధవారం ఐ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు సిబ్బంది విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అధికారం మరో మూడు నెలలే

- డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు



నవతెలంగాణ-నిర్మల్

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అధికారంలో ఉండేది మరో మూడు నెలలైనని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాస రాజేశ్వర్, వివిధ పార్టీల నాయకులు జిల్లా కేంద్రంలోని తమ నివాసంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో కబ్జాల మంత్రిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు భంగపాటు తప్పదని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సాదా సుదర్శన్, నాయకులు ఎండీ బాబా, ఎండీ నయీం, బోడిగం నరేష్, అజయ్ కుమార్, ఎండీ సమీర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన పలువురు గ్రామస్తులు, యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఒడ్నాల రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, అట్ల రామిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సమ్మెట రవి, దినేష్ పాల్గొన్నారు.

పూలాజీబాబా 99వ జయంతికి ఆహ్వానం



నవతెలంగాణ - జైనూర్

పూలాజీబాబా 99వ జయంతి వేడుకలకు హాజరుకావాలని సిద్దేశ్వర్ ఆలయం సంస్థాన్ అధ్యక్షులు ఇంజ్లె కేశవరావు బుధవారం కలెక్టర్ బొర్కాడె హేమంత్‌కు ఆహ్వాన పత్రం అందజేశారు. పాట్నాపూర్ సర్పంచ్ కందారె బాలాజీ, పూలాజీబాబా సిద్దేశ్వర్ ఆలయం సభ్యులతో కలిసి జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సామాజిక కార్యక్రమాలు చేసిన పూలాజీబాబా జీవితం ఆదర్శమన్నారు. సేవలను ప్రజలు నేటికీ గుర్తుంచుకున్నారని తెలిపారు. ఈ నెల 30న నిర్వహించబోయే జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జయంతి సందర్భంగా మహా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. 29న 12 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం, గ్రంథాల పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాత్రి 8 గంటలకు సామూహిన ధ్యాన దరణతో పాటు తిర్పన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 30న 10 గంటల నుండి ఒంటి గంట వరకు పూలాజీబాబా జన్మదిన కార్యక్రమం సందర్భంగా మహా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సుదామ్, బుక్రె సుభాష్, నారాయణ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
గురువారం 24 ఆగస్టు 2023

జూనియర్ కళాశాల తనిఖీ

నవతెలంగాణ-కుభీర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరిశురాం తనిఖీ చేశారు. మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. గతేడాది కళాశాల విద్యార్థులు ఎంసెట్ సీటు సాధించినందుకు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. జిల్లాలోనే కుభీర్ కళాశాలకు గుర్తింపు ఉందన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ హన్మంత్‌రావు, సంపత్, విజయ, భాస్కర్, శేఖర్, శ్రీనివాస్, రమేష్, నర్సయ్య, శివరాజ్, లింగయ్య, మాధవి ఉన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

నవతెలంగాణ-కడెం



వార్షిక తనిఖీలో భాగంగా మండల పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ ఎ.గంగారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భరోసానివ్వాలని పోలీసులకు సూచించారు. రికార్డులను పరిశీలించి ఇటీవల నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ, గార్డెన్, పోలీస్‌స్టేషన్ నిర్వహణ బాగుందని ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు. అనంతరం గార్డెన్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్సై కె.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ టిక్కెట్లలో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-నిర్మల్

బీఆర్ఎస్ ప్రకటించిన 115 మందిలో బీసీలకు 20 శాతం సీట్లు ఇవ్వడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. సిట్టింగ్‌లో ఉన్న కామారెడ్డి, హుజురాబాద్‌లో కూడా బీసీలకు టికెట్స్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు రజక, నాయిబ్రాహ్మణ, విశ్వ బ్రహ్మణ, ముదిరాజ్, ఒడ్డెర కులస్తులకు కనీసం ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. వెంటనే ప్రకటించిన టికెట్లను సవరించి బీసీలకు 60 శాతం టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ అనుబంధ కుల సంఘాలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

పీజీ సెట్‌లో పొట్టపెల్లి వాసి ప్రతిభ

నవతెలంగాణ-లక్ష్మణచాంద



ఉస్మానియా యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన పీజీ సెట్ ఫలితాలలో పొట్టపెల్లి-కే వాసి కృష్ణవేణి ప్రతిభ చాటారు. రాష్ట్ర స్థాయిలో ఎంఎ తెలుగు విభాగంలో 31ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థిని పలువురు విద్యావంతులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-బోథ్

ఎక్సైజ్ శాఖ ఉద్యోగి గంగాధర్ తన జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 50 బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాడపు మధుసూదన్, నాయకుడు అఖిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డ్ అందుకున్న ఏపీఓకు సన్మానం



నవతెలంగాణ-కుభీర్

ఉత్తమ అవార్డ్ అందుకున్న ఏపీఓ హరిలాల్‌ను టీఏలు, ఎఫ్ఏలు కలిసి బుధవారం సన్మానించారు. 15 ఆగస్టున జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డ్ అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు మహేష్, సాగర, మునీర్, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, శేషరావు, షకీల్, పరశురాం, దిలీప్ పాల్గొన్నారు.

అన్నా బావుసాఠే 103వ జయంతి ఉత్సవానికి ఆహ్వానం



నవతెలంగాణ-నార్నూర్

31న తాడిహత్నూర్ గ్రామంలో నిర్వహించే అన్నా భావు సాఠే 103 జయంతి ఉత్సవానికి రావాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌ను దళిత నాయకులు ఆహ్వానించారు. బుధవారం ఉట్నూర్‌లోని తన నివాసంలో జయంతి కరపత్రాలను విడుదల చేశారు. జయంతి ఉత్సవానికి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కాంబ్లే లక్ష్మణ్, సూర్యవంశి భాస్కర్, శివాజీ, జాధవ్ రమేష్, వాగ్మారే భావ్‌రావ్, బోస్లే పరమేశ్వర్, జాదవ్ పరమేశ్వర్, సూర్యవంశి తానాజీ, మాహాదేవ్ ఉన్నారు.

అడెల్లి ఆలయానికి రూ.22.84లక్షల ఆదాయం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహా పోచమ్మ ఆలయం వద్ద బుధవారం సంవత్సరం పాటు వివిధ దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో రూ.22లక్షల84 వేలు ఆదాయం చేకూరినట్లు ఆలయ చైర్మెన్ అయిటి చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రంగు రవికిషన్‌గౌడ్, పర్యవేక్షక అధికారి రాజమౌళి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుచరిత- రాజేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ పతానీ రాధ భుమేష్, మాజీ చైర్మన్లు మాధవ్ రావు, లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు సిబ్బంది, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

లోకల్ ఎవరో నాన్ లోకల్ ఎవరో ప్రజలకు తెలుసు

నవతెలంగాణ-ఖానాపూర్

లోకల్ ఎవరో నాన్ లోకల్ ఎవరో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ గోవింద నాయక్, బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు కామ్లే సూర్యకాంత్, శివాజీ కామ్లే, ఎస్సీ సెల్ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి గంగాధర్, అంబేద్కర్ సంఘం ఇన్‌చార్జి వాగ్మారే అన్నారు. ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో సుమన్‌బాయి ఎస్టీ కాదని కోర్టు తీర్పు ఇచ్చిన విషయం మర్చిపోద్దన్నారు. లోకల్ నాయకులపై పెత్తనం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర నుండి వచ్చిన వలసలను ప్రోత్సహించి, ఉమ్మడి జిల్లాలో లోకల్ గిరిజనులకు అన్యాయం చేయడం వల్ల మూడు సార్లు ప్రజలు వారిని ఓడించారని తెలిపారు. ఇప్పటికైనా రమేష్ రాథోడ్ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

కొనసాగుతున్న గృహలక్ష్మి సర్వే

నవతెలంగాణ-నార్నూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా గ్రామంలో సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో సర్వే తీరును ఎంపిడిఓ కావల రమేష్ పరిశీలించారు. దరఖాస్తుదారులు ఇంట్లో ఉండి సహకరించాలని కోరారు. వారి వెంట కార్యదర్శి రాజశేఖర్, టిఏ సాదిక్ ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి దివ్యాంగులకు అన్ని తానై అండగా, భరోసాగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో దివ్యాంగులైన చిన్నారులకు వినికిడి యంత్రాలు 154, చక్రాల కుర్చీలు 46, ముడు చక్రాల కుర్చీలు 9, కృత్రిమ అవయవాలు 43 ఉపకరణాలను కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, ఎవరికన్నా తక్కువ కాదన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు దివ్యాంగులకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోజుల్లో దివ్యాంగులు చాలా రంగాలలో పోటీలలో పాల్గొనే రీతిలో ముందుకు సాగుతున్నారని, టెక్నాలజీ పెరిగిందని తెలిపారు. ఎక్కడ నిరుత్సాహం చెందకుండా ప్రతి రంగంలో ముందుకు వెళ్లడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని వెల్లడించారు. అసహాయులైన దివ్యాంగులకు సీఎం కేసీఆర్ మానవీయ దృక్పథంతో దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,016 నుంచి రూ.4,016కు పెంచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంఢ్రత్ ఈశ్వర్, డిఆర్డిఓ విజయలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

విజయోత్సవాన్ని తలపించిన స్వాగతోత్సవం

నవతెలంగాణ-ఖానాపూర్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ స్వాగతోత్సవ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల లిస్టు ప్రకటించిన అనంతరం బుధవారం జాన్సన్ నాయక్ ఖానాపూర్‌కు వచ్చారు. బాదన్‌కుర్తి వద్దకు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని గుస్సాడీ నృత్యాలతో స్వాగతం పలికారు. ముందుగా బాదన్‌కుర్తి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి ప్రత్యేక వాహనంలో భారీ ర్యాలీగా మెయిన్ రోడ్ నుండి ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్దకు చేరుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడుతూ కార్యకర్తలంతా కలిసికట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలని అన్నారు. అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్‌చౌక్ మీదుగా ఆయన నివాసానికి చేరుకున్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాన్సన్ నాయక్ కోసం మొక్కులు చెల్లించిన నాయకులు

బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థిగా భూక్యా జాన్సన్ నాయక్‌కు పార్టీ టికెట్ ఇవ్వాలని మండలంలోని గోసంపల్లే, నడింపల్లే యువకులు తిరుపతి వేంకటేశ్వర స్వామికి మొక్కు కున్నారు. కోరిక నెరవేరినందుకు బుధవారం తిరుపతి దేవస్థానానికి కాలినడకన వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ తరఫున జాన్సన్ నాయక్ భారీ మెజారిటీతో గెలవాలని మొక్కుకున్నారు. భవిష్యత్తులో జాన్సన్ సేన అధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేస్తామన్నారు. ఇందులో కొడిమెల విరేశ్, ఎరుకల వెంకటేష్, చిగుర్ల రాజేశ్వర్, నాగుల గంగారాంగౌడ్ ఉన్నారు.

వృత్తి నైపుణ్యం శిక్షణ పొందిన వారికి కిట్ల అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. పట్టణంలోని శాంతినగర్‌లో న్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాక్ ద్వారా మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అంశాల్లో శిక్షణ పొందిన వారికి కిట్లను పంపిణీ చేశారు. ఆసక్తి కలిగినవారు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అతిథులు సూచించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ఆయా విభాగాల్లో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలోనే గృహలక్ష్మి పథకం కింద పెద్ద ఎత్తున ఇండ్లను నిర్మించనున్న నేపథ్యంలో శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. శిక్షణ పొందిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, టిఆర్ఎస్ నాయకులు ఇబ్బు, జంగిలి ప్రశాంత్, న్యాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

టికెట్లకు కేటాయింపులో అన్యాయం చేస్తే ఊరుకోం

నవతెలంగాణ-భైంసా



బీఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ల కేటాయింపులో ముదిరాజులకు ఒక్క సీటు ఇవ్వకుండా అన్యాయం చేసిందని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పోతారం కిష్టయ్య అన్నారు. బుధవారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీలు ముదిరాజులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర బీసీలను కలుపుకొని తమ సత్తా ఏంటో కేసీఆర్‌కు చూపిస్తామన్నారు. రెడ్డిలకు, రావులకు టికెట్లు ఇచ్చి ముదిరాజులకు చిన్నచూపు చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్‌లో ఉన్న ముదిరాజులు ఈ విషయంలో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సత్వరం కోలుకోకపోతే ముదిరాజ్ జాతి విచ్ఛిన్నమవుతుందని, అందరూ కలిసికట్టుగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. సమావేశంలో నాయకులు రాంటేక్ సాయిలు, బాలాపూర్ లింగం, లక్కడి గంగాధర్, పల్సి రామకృష్ణ, నవీన్, సందీప్, పోతన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి యత్నం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని, పాత పథకాలకు సున్నాలు వేయడం తప్ప కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమీ లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మండిపడ్డారు. అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్‌ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. పార్టీ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్లగా మార్గమధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు వాగ్వివాదం జరుగగా అక్కడే రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దగాపడ్డ తెలంగాణలో రైతులు, సామాన్యులు, విద్యార్థులు, ఉద్యోగులు ఏ ఒక్కరూ కూడా సంతృప్తితో లేరన్నారు. కేంద్రం అందించే అభివృద్ధి పనులకు, పథకాలకు బీఆర్ఎస్ రంగులు అద్ది తమ పథకాలుగా చెప్పుకుంటూ వస్తుందన్నారు. నిరసనలో లోక ప్రవీణ్‌రెడ్డి, జోగు రవి, రత్నాకర్‌రెడ్డి, చిలుకూరు జ్యోతిరెడ్డి, ధోని జ్యోతి, దయాకర్, మహేందర్, ఆకుల ప్రవీణ్, రాజేష్, రాకేష్ పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-బోథ్

వికలాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్‌లో వికలాంగులకు పింఛన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ఇస్తున్న రూ.3016 పెన్షన్‌ను రూ. 4016 పెంచి ఇస్తోందన్నారు. నియోజకవర్గంలో బీడీ టేకేదారులకు నూతన పెన్షన్లు, వికలాంగుల పెన్షన్ నెలకు కోటీ11వేలు ఇస్తున్నామని తెలిపారు. అనంతరం బోథ్, పొచ్చర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.46,500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ రుక్మాన్‌సింగ్, వైస్ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, సర్పంచ్ సురేందర్, ఎలుక రాజు, జగన్‌రెడ్డి, మల్లెపూల సుభాష్, రమణగౌడ్, లింబాజీ, తాహెర్, భోజన్న, ఉమేష్, ఇచ్చోడ మండల కన్వీనర్లు కృష్ణారెడ్డి, నాయకులు తోట వెంకటేష్, మహమూద్, రవీందర్, పోశెట్టి, సోమన్న, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ

నవతెలంగాణ-ఇచ్చోడ

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని టిపిసిసి సభ్యులు, బోథ్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. మండలంలోని బాబ్జిపేట్, శివునిగూడ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రైతు, యూత్ డిక్లరేషన్‌లో పొందుపరచిన హామీలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద, బడుగు వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రజావళి, షేక్ ఇమామ్, రాజేశ్వర్, సుదర్శన్‌గౌడ్, లచ్చన్న, కళా రవి, కృష్ణ, శ్రీధర్, రమేష్, జగదీష్, బూర్గుల మల్లేష్, పడిగెల రమేష్, రాజావళి, గంగారాం, భూమన్న, కిష్టన్న, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలి



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని మాదాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డును ప్రభుత్వం వెంటనే నిర్మించాలని దళిత హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు జాదవ్ శేఖర్ అన్నారు. బుధవారం మాదాపూర్ గ్రామానికి పేషెంట్‌ను తీసుకురావడానికి అంబులెన్స్ రాగా రోడ్డు సరిగా లేకపోవడంతో మధ్యలో ఇరుకుంది. దీంతో గ్రామస్తుల సహకారంతో అంబులెన్స్‌ను లాగి రోడ్డు దాటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డును నిర్మించాలని వేడుకున్నారు. వారి వెంట సర్పంచ్ సలాం ఆనంద్‌రావ్, భోగే అభంగ్, కాంబ్లే చంద్రకాంత్, సదానంద్ ఉన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు

నవతెలంగాణ-ఖానాపూర్

అక్రమంగా గుడుంబాను విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలోని సుభాష్‌నగర్, గాంధీనగర్ కాలనీలో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురు మహిళలను పట్టుకుని కేసు నమోదు చేశారు. ఒక్కొక్కరి వద్ద ఐదు లీటర్ల గుడుంబాను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో సిబ్బంది ముత్యం, గౌతమ్, భాస్కర్, రవీందర్, కల్పన పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని జామ్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు బాలకిష్టు రాజేందర్ బుధవారం బీజేపీ నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రాజేందర్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కరిపే విలాస్, నాయకులు రాంశంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, చెన్నా రాజేశ్వర్, తిరుమలచారి, ఆడెపు మహేందర్, నాయకులు అయిండ్ల మధు, రాంలింగారెడ్డి, అల్లాడి నర్సయ్య, తుల మహేందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ గమ్యం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆర్టీసీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గమ్యం యాప్ ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకుని ఆర్టీసీ సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కల్పన సూచించారు. బుధవారం పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు గమ్యం యాప్ గురించి వివరించారు. వారి ఫోన్లలో గమ్యం యాప్ డౌన్‌లోడ్ చేయించారు. శారు. ఈ కార్యక్రమంలో విల్లేజ్ బస్ ఆఫీసర్లు శ్రీనివాస్, సతీష్, అశోక్ ఉన్నారు.

పెన్షన్ పెంపుతో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తాంసి

దివ్యాంగులకు సీఎం కేసీఆర్ ప్రతి నెల ఇచ్చే పెన్షన్ రూ.4016కు పెంచడంతో బుధవారం భీంపూర్ మండలం పిప్పల్‌కోటి, తాంసి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్‌తో కలిసి దివ్యాంగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రత్నప్రకాష్ మాట్లాడుతూ దివ్యాంగులు అంగవైకల్యంతో ఎలాంటి పనులు చేయలేక కేవలం పెన్షన్‌పైననే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అలాంటి వారికి సీఎం పెద్ద దిక్కుగా ఉంటూ వారి జీవనానికి నెలకు రూ.4016 పెన్షన్ పెంచడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అఫ్రోజ్, రజినీకాంత్‌రెడ్డి, దివ్యాంగులు గంగారాం, పార్వతిబాయి, ఆశన్న, పొచ్చన్న, సతీష్, గంగమ్మ పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నిర్మల్

మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా సర్కారు దవాఖానాల్లో ప్రసవ సేవలు పొందే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ ఎంసీహెచ్ (మాతా శిశు ఆసుపత్రి)లో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.35లక్షల వ్యయంతో చిన్నారుల కోసం నియో నేటల్ వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ కేటాయించామన్నారు. దీనిలో ఇన్ క్యుబేటర్, వెంటిలేటర్లతో కూడిన సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఎంహెచ్ఓ ధనరాజ్, మున్సిపల్ చైర్మన్ గంఢ్రత్ ఈశ్వర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధి, సాధికారతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌లోని బాల్ రక్షక్ భవన్‌లో అలియన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ కార్యక్రమంలో భాగంగా యూనిసెఫ్, మహిత సహకారంతో సెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల అభివృద్ధి, సాధికారతపై జిల్లాస్థాయి పిల్లల సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్మన్ వెంకటస్వామి మాట్లాడుతూ పిల్లలు చదువుకునే క్రమంలో మొబైల్, ఇంటర్నెట్ వినియోగం, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలకు బానిసవ్వకుండా చూడాలన్నారు. చదువుపై ఏకాగ్రత సాధిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. పిల్లల సాధికారత వల్లే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. డిసిపిఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లల హక్కులు, రక్షణ కోసం పని చేస్తున్న వ్యవస్థలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, దశరథ్, సమీర్ ఉల్లా ఖాన్, సెడ్స్ డైరెక్టర్ సురేందర్, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్‌రెడ్డి, బాలల పరిరక్షణ విభాగం అధికారులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

అనునిత్యం జనపక్షం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

గురువారం 24 ఆగస్టు 2023

దివాకర్‌రావుకు ఘన స్వాగతంపలికిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-దండేపల్లి

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థిగా దివాకర్‌రావును ప్రకటించడంతో బుధవారం మంచిర్యాలకు వస్తున్న దివాకర్‌రావుకు ఆ పార్టీ శ్రేణులు గూడె వద్ద రహదారిపై ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన గూడెం సత్యదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా గజమాలతో ఆయనను సత్కరించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కెసిఆర్ జిందాబాద్ దివాకర్ రావు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా లక్షెట్టిపేటకు బయలుదేరారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ మోటపలుకుల గురువయ్య, సహకార సంఘం అధ్యక్షుడు లింగన్న, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మండలంలోని అప్పపెల్లిలో సీసీ రోడ్‌కు ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో పెద్దఎత్తున నిదులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొతుగూడ పాఠశాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులతో చదువుల గురించి మధ్యాహ్న భోజనాల గురించి తెలుసుకున్నారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాపూరావ్, సువర్ణ, వినోద్, నాయకులు బద్రి సత్యనారాయణ, నంబయ్య మురళి, కృష్ణ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మోతుగుడ, అప్పపల్లి గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో టీకాల పంపిణీలో భాగంగా మోతుగుడా గ్రామంలో 250 పశువులకు, అప్పపల్లి గ్రామంలో 650 ఆవులు, ఎడ్లు, బర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వాయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాబురావు, వినోద్, నాయకులు నంబయ్య, సత్యనారాయణ, పశు వైద్య అధికారి డాక్టర్ మురళి కృష్ణ, పశువైద్య సిబ్బంది నాగన్న, పురుషోత్తం, ప్రశాంత్, వినోద్, రాజు, గజానంద్ పాల్గొన్నారు.

హాజీపూర్ : మండలంలోని ఘడ్‌పూర్, నాగారం గ్రామాల్లో బుధవారం మండల పశు వైద్యాధికారి శాంతి రేఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు, నట్టల నివారణ మందులు వేశారు. 340 ఆవులు, 112 గేదెలకు ఈ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ అగ్నివేశ్, ఓఎస్ నారాయణ, సికిందర్, గోపమిత్ర రమేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను విస్మరించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-మందమర్రి



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో ముదిరాజులను విస్మరించిందని ముదిరాజ్ జిల్లా యూత్ అధ్యక్షుడు నూనె నవీన్ అన్నారు. మందమర్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 లక్షల మంది జనాభా 10 శాతం రిజర్వేషన్ కలిగిన ముదిరాజులకు బీఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ ఒక్కటి కూడా కేటాయించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ముదిరాజుల తరపున ఎన్నికైన ఈటెల రాజేందర్‌ని భర్తఫ్ చేసి ముదిరాజుల ఆత్మగౌరాన్ని దెబ్బతీశారని విమర్శించారు. ముదిరాజులందరూ ఏకమై బీఆర్ఎస్ ఓటమికి నాంది పలుకుతామని తెలిపారు.

తాండూరు తహసీల్దార్‌గా డి.రోహిత్

నవతెలంగాణ-తాండూర్



తాండూర్ తహసీల్దార్‌గా రోహిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తాండూర్ తహసీల్దార్‌గా మూడు సంవత్సరాలు పనిచేసిన డి.కవిత ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొమురంభీం జిల్లా దహెగాంకు బదిలీ కాగా మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసేన రోహిత్ తాండూర్ తహసీల్దారుగా నియామకమయ్యారు. ఉమ్మడి జిల్లాలో వివిధ మండల రెవెన్యూ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించిన రోహిత్ గతంలో భీమిని తహసీల్దారుగా పనిచేశారు. తాండూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యనిర్వాహక పనులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

ఇంటింటికి దోమల మందు పిచికారి

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని గోండ్‌కొటార గ్రామంలో డ్రైడే సందర్భంగా బుధవారం ఇంటింటికి తిరుగుతూ దోమల మందు పిచికారి చేశారు. దీంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచే విధంగా గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం హెచ్ఈఓ రవిదాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీటీడీఓ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్‌రావు, ఎస్ఏ భగవాన్‌దాస్, ఏడబ్ల్యుసీ ఆశా, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-జన్నారం



రెండవ ఏఎన్ఎములను రెగ్యులర్ చేయాలని తెలంగాణ నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవదిక సమ్మె విషయంపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్‌ను హైదరాబాదులో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గతకొన్ని రోజులుగా హెల్త్ డిపార్ట్‌మెంట్‌లోని రెండవ ఏఎన్ఎంలు వారి ఉద్యోగ భద్రతలో భాగంగా రెగ్యులర్ చేయాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాని కోరారు. స్పందించిన వినోద్ కుమార్ ఆ అంశం పట్ల ప్రభుత్వానికి పూర్తి సమాచారం ఉన్నట్లు త్వరలోనే వారి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి గాదం రాజేష్ పశస్ర బీమా బల్ ఎస్ఎస్‌బీ(పారా మిలిటరి)కి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, లక్ష్మి, శ్రీధర్, భారతి, రమాదేవి, శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

జడ్పీటీసీ ఆధ్వర్యంలో కోవ లక్ష్మికి స్వాగతం

నవతెలంగాణ-వాంకిడి

ఇటీవల ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మికి టికెట్ కరారు కాగా బుధవారం మండలకేంద్రానికి ఆమె రావటంతో జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. దీనిలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ జూదం... యువతకు శాపం

- రాజకీయ పైరవీలు.. నామమాత్రపు కేసులు
- భయం లేకుండా తప్పుదోవ పడుతున్న యువత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

చిన్న వయస్సులోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు ఆ యువకుడు. రూ. 3 లక్షల వరకు పోగొట్టుకున్నాడు. మళ్లీ రూ. 20 వేల వరకు తాను పని చేసే ఫైనాన్స్ డబ్బులను ఆన్‌లైన్ బెట్టింగ్‌కు వాడుకొని పోగొట్టుకున్నాడు. ఏం చేయాలో తోచని పరిస్థితులలో తన తలపై తానే బీరు బాటిల్‌తో కొట్టుకొని దోపిడీ దొంగలు తనను కొట్టి ఫైనాన్స్‌కు చెందిన డబ్బులను తీసుకొని పరార్ అయినట్లుగా చిత్రీకరించి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసి చివరికి పోలీసులకు చిక్కాడు.

ఇది ఇటీవల కాగజ్‌నగర్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన

ఇదొక్కటే కాదు. అటు ఆన్‌లైన్ బెట్టింగ్, ఇటు మట్కా కాగజ్‌నగర్‌లో జోరుగా సాగుతోంది. మట్కా బారిన పడి యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఈ నష్టాన్ని పూడ్చుకునేందుకు మరో నేరానికి పాల్పడుతున్నారు. ఇటీవల ఈజ్‌గాం సమీపంలో జరిగిన వ్యవహారమిదే. 29 ఏళ్ల వయస్సు ఉన్న యువకుడు మూడేళ్ల క్రితం నుండే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతున్నాడు. జరిగిన ఆర్థిక నష్టాన్ని పూడ్చుకునేందుకు తాను పని చేసే ఫైనాన్స్ సంస్థకు చెందిన డబ్బులను దొంగతనం చేసేందుకు వెనుకాడలేదు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడమే ఒక తప్పయితే, పోలీసులను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేయడం మరో తప్పు. ఇదే విధంగా యువత బెట్టింగ్‌లు, మట్కాకు అలవాటు పడి కేసుల బారిన పడుతున్నారు.

కాగజ్‌నగర్‌లోనే అధికం

ఈ బెట్టింగ్, మట్కా జూదం కాగజ్‌నగర్‌లోనే అధికంగా ఉంది. గత రెండు నెలల కాలంలో కాగజ్‌నగర్‌లో సుమారు 20 వరకు కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని మారుమూల వాడలలో ఈ బెట్టింగ్, మట్కా జూదం ప్రతీ రోజు కొనసాగుతోంది. గతంలో కమీషన్ ఏజెంట్లు ఈ జూదం ఆడించేవారు. కాని పెరిగిన సాంకేతికత కారణంగా ఇపుడు అంతా ఆన్‌లైన్‌లోనే కొనసాగుతోంది. డబ్బులు పంపడం, జూదం ఆడడం, తమ నెంబర్‌కు డబ్బులు వస్తే ఆన్‌లైన్‌లోనే పంపడం యదావిధిగా సాగుతోంది. పట్టణంలోని ఏ ఏ ఏరియాలో ఈ జూదం కొనసాగుతుందో పోలీసు శాఖకు పూర్తి అవగాహన ఉంది. కాని కొన్ని సందర్భాలలో మాత్రమే వారు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు.

నామమాత్రపు కేసులతో పాటు రాజకీయ పైరవీలు

జూదం ఆడుతూ యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే దీనికి రాజకీయ పైరవీలు తోడవుతున్నాయి. యవత చెడు మార్గంలో నడువకుండా సన్మార్గంలోకి తీసుకురావాల్సిన రాజకీయ నేతలు వారి రాజకీయ అవసరాల కోసం యువతను ఈ విధంగా వాడుకోవాల్సి రావడం బాధాకరం. పోలీసులకు యువకులు పట్టుబడితే చాలు పైనుండి పోలీసు శాఖపై ఒత్తిడి రావడం సహజంగా మారింది. దీనితో పోలీసులు పిటీ కేసులు పెట్టి వారిని కోర్టులో హాజరు పర్చుతున్నారు. కోర్టులో జరిమానా కట్టడం, బయటకు రావడం, యదావిధిగా మళ్లీ జూదం ఆడడం పరిపాటిగా మారింది. ఇటీవల ఈజ్‌గాం సమీపంలో దారి దోపిడీ కేసులో కూడా పెద్ద ఎత్తున పైరవీ కొనసాగినట్లు తెలిసింది. దారి దోపిడీ జరిగినట్లు పోలీసు శాఖను తప్పుదారి పట్టించడమే కాకుండా, ఆ యువకుని ఫోన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడినట్లు పోలీసు శాఖకు ఆధారాలతో సహా నిరూపితమైంది. కాని పోలీసులు మాత్రం కేవలం ఐపీసీ 182 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసు నమోదు చేయలేదు. పైగా ఆ నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టకుండా కేవలం అధికారుల ప్రెస్‌మీట్‌తోనే సరిపెట్టారు. దీని వెనుక రాజకీయ నేతల హస్తముందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఈజ్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్‌ను వివరణ కోరగా పోలీసు శాఖను తప్పుదోవ పట్టించాడనే కారణంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేసు నమోదు చేసేందుకు ఆధారాలు లేవని, దీనిలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని తెలిపారు.



మట్కా ఆడే నెంబర్ల చీటీ



డబ్బులతో ఆడే మట్కా నెంబర్లు

మోకాళ్లపై నిలబడి రెండో ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రెండో ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఎనిమిదవ రోజు మోకాళ్ళ మీద నిలబడి కార్మికులు నిరసన తెలిపారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కరోన సమయంలో ఏఎన్ఎంలను దేవుళ్ళతో సమానంగా పోల్చారని ఇప్పుడు వాళ్ళని చిన్న చూపు చూస్తూ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి పట్టిన చీడ పురుగులాంటి వాడని, నయవంచకుడు పూటకో మాట అబద్దాలు చెప్పే పచ్చి మోసగాడని మండిపడ్డారు. తెలంగాణ వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మనెంట్ చేస్తామని చెప్పి నేడు మాట తప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ లెక్చరర్లు, వీఆర్ఏలను ఏవిదంగా రెగ్యులర్ చేశారో అలాగే ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా అధ్యక్షులు సంతోషి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యక్షులు భాగ్య, రజిని, ప్రచార కార్యదర్శి కమల, భూదేవి, ప్రమీల, కోశాధికారి సునీత, నాయకులు తిరుమల, మీనా, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

వ్యాగన్ లోడింగ్ సిస్టం పనితీరు పరిశీలన

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ బర్తేష్ కుమార్ జైన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి బుధవారం వ్యాగన్ లోడింగ్ సిస్టం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ బర్తేష్ కుమార్ జైన్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు వ్యాగన్లలో నింపు విధానాన్ని, రైల్వే ట్రాక్‌లను పరిశీలించారు. శ్రీరాంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి రైల్వే లైన్ ద్వారా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జైపూర్‌కు వెళ్తున్న రైల్వే ట్రాక్ ఎలా ఉందని సంబంధిత రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైల్వే ట్రాక్ మరమ్మత్తులు ఏమైనా ఉంటే వాటిని ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ ఉండాలని సూచించారు. అనంతరం కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, క్వాలిటీ మేనేజర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఇన్చార్జి కోల్ హ్యాడ్లింగ్ ప్లాంట్ డీజీఎం మోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము, సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ డాక్టర్ సురేష్‌రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.మోహన్ కృష్ణ, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బసవరాజు, కమర్షియల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని ముత్తంపేట గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి అందులో విగ్రహ ప్రతిష్టాపన కోసం మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి బుధవారం విగ్రహాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బోనగిరి ప్రకాష్ పాల్గొన్నారు.

బీజేపీ శక్తి కేంద్ర బూత్ స్థాయి సమావేశం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో బాగంగా బీజేపీ శక్తి కేంద్ర, బూత్ స్థాయి అధ్యక్షులతో బుధవారం విస్తృత స్థాయి సమావేశాన్ని స్థానిక ఠాకూర్ స్టేడియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కర్నాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం పట్టణ డ్వాక్రా గ్రూప్ మహిళలతొ గ్రూప్ సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, మాజి ఎమ్మెల్యే సంజీవరావు, పట్ట అధ్యక్షులు మహంకాళి శ్రీనువాస్, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జన్నారం

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వనజారెడ్డి సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో 5కే రన్ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

నవతెలంగాణ-బెజ్జూర్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తామని, సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే కీర్తికుమార్ బంగిడియా అన్నారు. బుధవారం సలుగుపెల్లి గ్రామంలో నిర్వహించిన పార్లమెంటు ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకొనేదిలేదని తమ సత్తా చూపిస్తామన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, బూత్‌లెవల్‌లో దృష్టి సారించాలన్నారు. తరల్‌వాని యాప్‌ను ప్రతి ఒక్కరి వద్దకు తీసుకెళ్లాలని, దీనిలో బీజేపీ చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలుస్తాయన్నారు. మూడు రోజులపాటు నియోజకవర్గంలో పర్యటించాలని అదిష్ఠానం ఆదేశాల మేరకు పర్యటిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు, నాయకులు కొంగ సత్యనారాయణ, వీరభద్రచారి, ఉమ్మెర బాలకృష్ణ, వసీఖాన్, మోహన్, తాళ్ల రామయ్య, శ్రావన్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం మంజూరైన 32 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎంపీపీ పేందూర్ మోతిరాం, జడ్పీటీసీ సెడ్మకి ద్రుపత బాయి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహల్దార్ జమీర్, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్, కలాం, ఎంపీటీసీ ఇష్తాకార్ అహ్మద్, సర్పంచులు తొడసం జగన్నాథరావు, గుణవంత్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఇనూస్, కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

వడివడిగా వరి నాట్లు

నవతెలంగాణ-తాండూర్

భారీ వర్షాలకు గొలుసు కట్టు చెరువులు పూర్తిస్థాయిలో నిండడంతో తాండూరు మండలంలో వరి నాట్లు మొదలయ్యాయి. చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారుతుండడంతో ఆయకట్టు పొలాల్లో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. ఆయకట్టు కింద రైతులు ట్రాక్టర్ల ద్వారా చదును పనులు ప్రారంభించారు. మండలంలో మొత్తం 46 ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా రైతులు చెరువుల ఆయకట్టు కింద ప్రధాన పంటగా వరి సాగు చేస్తుంటారు. సంవత్సరం పొడుగునా కూలి దొరుకుతుందని వ్యవసాయ కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం చెరువులు కుంటలు బోర్వెల్స్ కింద మొత్తం 5400 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తుండగా చౌటపల్లి చెరువుకు గండిపడడంతో 70 ఎకరాల వారి సాగు తగ్గింది. మండలంలో మెట్ట సాగు కింద 11,120 ఎకరాల్లో పత్తి సాగు అవుతుంది. మొదట్లో అధిక వర్షాలు వల్ల పత్తి పంట పెరుగుదలకు అవాంతరం ఏర్పడినప్ప టికి తదుపరి సాధారణ వర్షం కురవడంతో పత్తి పంటలో ఆశాజనకమైన వాతావరణం ఏర్పడింది .

సంస్యరక్షణ చర్యలు చేపట్టండి

-కిరణ్మయి, వ్యవసాయ అధికారి



రైతులు వరి పత్తిలో సంస్య రక్షణ చర్యలు చేపట్టాలి. వరి నాటు వేసేటప్పుడు పొలంగట్లపై గడ్డి లేకుండా చూసుకోవాలి. చదరపు మీటర్కు 44 మొక్కలు వచ్చేలా నాటుకుంటే అదిక దిగుబడులు వస్తాయి. మొదటి దశలోనే పొటాష్ ఎరువులు వాడడం వల్లపంట నాణ్యత పెరిగి అధిక దిగిబడులు సాధించవచ్చు. పత్తిలో అనుకూలమైన సమయంలో అంతర కృషి చేయాలి. పురుగు మందులతో పాటు యూరియా పొటాషియం కల్పిన ఎరువులను పిచికారి చేయాలి. పత్తి వరి పంటలో ప్రధాన సమస్య దోమపోటును గమనిస్తూ నివారణ చర్యలు చేపట్టినట్లయితే మంచి దిగుబడులు పొందవచ్చు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

కండ్లకు గంతలతో భగీరథ కార్మికుల నిరసన



నవతెలంగాణ-కెరమెరి

వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికులు బుధవారం మండల కేంద్రంలోని అనార్పల్లి చౌరస్తాలో ఉన్న వాటర్ పంప్ వద్ద కండ్లకు గంతలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మిషన్ భగీరత కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గత ఐదు నెలలుగా మిషన్ భగీరథ యాజమాన్యాలు వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. సత్వరమే నాలుగు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే నెల రెండు నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దండుగుల భీంరాజ్, మహేష్ , తిరుపతి, సాయి, శంకర్, మహేందర్, నితిన్, శంకర్, అంకుష్ పాల్గొన్నారు

పాత పోలీస్ క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని పాత పోలీస్ క్వార్టర్లకు మరమ్మతులు చేపట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత ఒక్కసారిగా సిబ్బంది సంఖ్య పెరగడం, చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన పోలీస్ గృహ సముదాయం శితిలవస్థకు చేరి నివాసానికి అనుగుణంగా లేకుండా ఉన్నాయన్నారు. ఆకాశాన్ని అంటుతున్న అద్దె చెల్లించలేక పోలీసుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెరుగు ఆత్మారం, నాయకులు రాచబత్తుల మల్లికార్జున్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిరాం పోల్కార్, రాష్ట్ర కార్యదర్శి రామిళ్ల మహేష్ పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు

నవతెంగాణ-చెన్నూర్

మండలంలోని కిష్టంపేట డిగ్రీ కళాశాలలో మంగళవారం చంద్రయాన్-3 విజయంపై కళాశాల విద్యార్థిని, విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆధ్వర్యంలో ముందుగా చంద్రయాన్-3 మోడల్‌ను తయారు చేయించి, వివరాలను విద్యార్థులకు తెలిపారు. సుమారు 10 విద్యాసంస్థల విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లేక్చరర్స్ ఎండీ పాషా, కృష్ణగోపాల్, జైపాల్, స్వప్న, శీరిష పాల్గొన్నారు.

గ్రామ సోషల్ మీడియా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని రొయ్యలపల్లి, ఆలుగామా గ్రామాలలో బుధవారం గ్రామ బీఆర్ఎస్ సోషల్ మీడియా కమిటీలను మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అసంపల్లి సంపత్ అధ్యక్షతన నియమించారు. ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ అభివృద్ధికి కృషి చేస్తున్న యువతకు కమిటీలో స్థానం కల్పించారు. రొయ్యల పల్లి గ్రామంలో గోమసా మురళీకృష్ణ చేతుల మీదగా, ఆలుగామా గ్రామంలో అధ్యక్షుడుగా కొండగుర్ల జైపాల్‌ను నియమిస్తూ ఆలుగమా తపాలా శాఖ ఉద్యోగి గోమాస ప్రవీణ్ కుమార్ చేతుల మీదగా కమిటీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు చేసే ప్రతి పోస్టును ఖండించాలని అన్నారు.

మైనంపల్లి హనుమంత్‌రావు దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మైనంపెల్లి హనుమంత్‌రావు దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు, మంత్రి హరీష్‌రావు అభిమాన సంఘం ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరీష్‌రావు లాంటి నాయకుడు తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు కేసీఆర్ వెంట నడుస్తున్న ఏకైక నాయకుడని, హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపెల్లి హనుమంత్‌రావును బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నరేష్, సాయిబాబు, రాకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 24 ఆగస్టు 2023

వారసులు సింగరేణి అభివృద్ధిలో తోడ్పడాలి

నవతెలంగాణ-నస్పూర్

కారుణ్య నియామకం పొందిన యువతీ, యువకులు కష్టపడి సింగరేణి అభివృద్ధిలో తోడ్పడాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం కారుణ్య నియామకల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో 43 మందికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ అరవింద రావు, సీనియర్ పీఓ కాంతారావు, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్, పీఓఏ బాపయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి సింగరేణి పెద్దపీట

నవతెలంగాణ-నస్పూర్

కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తోందని శ్రీరాంపూర్ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ అన్నారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా బుధవారం ఎస్ఆర్పి-3 గనిపై ఉద్యోగుల కోసం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మధుమేహం, బిపితో బాధపడే కార్మికులకు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏరియా మెడికల్ ఆఫీసర్ లోక్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ-3 డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సురేందర్‌రెడ్డి, రక్షణాధికారి శ్రీధర్, సంక్షేమాధికారి గౌస్ పాషా, టీబీజీకే స్పీడ్ సెక్రెటరీ గోపాల్ పాల్గొన్నారు.

ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-నస్పూర్

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, స్థిరమైన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్, ఆశా జిల్లా యూనియన్ అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ ఆశాల సమస్యలనుపరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, పారితోషకం పేరుతో ఆశాలను శ్రమ దోపిడీకి గురిచేస్తోందని విమర్శించారు. కనీస వేతనం కూడా చెల్లించడం లేదని ఉద్యోగ భద్రత కల్పించడం లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో నిరుపేదలకు వైద్య సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు అందించడంలో, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యం అందించిన ప్రభుత్వం గుర్తించడం లేదని వాపోయారు. ఆశాలకు కనీస వేతనం రూ.28 వేలు చెల్లించాలని, రూ.25 లక్షల ప్రమాద భీమా సౌకర్య కల్పించాలన్నారు. ఆశాలకు అవసరమైన 35 రిజిస్టర్‌లు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని, పెండింగ్ లెప్రసీ, ఎండీఏ, ట్రేనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, కరోనా సమయంలో రిస్క్ అలావెన్స్‌లు రూ.19 వేలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లీలా, భాగ్య, రాణి , అనురాధ, వెంకటలక్ష్మి, నాగుబాయ్, లావణ్య, పుష్పలత, సుమలత పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండలంలోని రావింద్రణగర్-1 సామాజిక ఆస్పత్రిలో డాక్టర్ అజీమ్ ఉద్దీన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆశ వర్కర్లు అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొంది రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తు, ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు ప్రమీల, ఉపాధ్యక్షురాలు అనురాధ, లక్ష్మి, హంస పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు



నవతెలంగాణ-మందమర్రి

చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ కోసం డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షుడు డా.దాసరపు శ్రీనివాస్ దంపతులు బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. గాంధీభవన్ లోని పర్యవేక్షకులకు కార్యకర్తల సమక్షంలో దరఖాస్తు పత్రాన్ని అందించారు. రానున్న ఎన్నికలలో పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తే ప్రజలకు తమవంతు సేవలు చేస్తామని తెలిపారు.

రామకృష్ణాపూర్ : చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వాలని పీసీసీ సభ్యుడు నూకల రమేష్ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రఘునాథ్‌రెడ్డితో కలిసి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ ముజాహిద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గాందే రామ్ చందర్, చెన్నూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజమల్లగౌడ్, పాల్గొన్నారు.

తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాన-దహెగాం

తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మురళీగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మురళీగూడ గ్రామానికి చెందిన కొముర్ం శ్రీనివాస్(55)గత కొన్నేళ్లుగా తాగుడుకు బానిసై నేను ఉరివేసుకుని చనిపోతానని తరుచు కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురిచేసేవాడని కొన్నిసార్లు తాడు తీసుకుని వెళ్ళేవాడని అన్నారు. బుధవారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని మోతుకు చెట్టుకు ఉరివేసుకుని ఉన్న వ్యక్తిని గమనించిన కొందరు కుటుంబ సభ్యులకు తెలువగ పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటన స్థలానికి చేరుకుని భార్య సత్యక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వివాదాస్పద పోస్టు పట్ల ఆందోళన

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

నజ్రూల్‌నగర్‌లో ఓ వర్గానికి చెందిన దేవతామూర్తుల పట్ల మరో వర్గానికి చెందిన ఓ వ్యక్తి సోషల్ మీడియాలో చేసిన పోస్టు వివాదానికి దారితీసింది. సదరు దేవతామూర్తుల వర్గానికి చెందిన యువకులు బుధవారం నజ్రూల్‌నగర్‌లో ఆందోళనకు దిగారు. వివాదాస్పద పోస్ట్ చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని ధర్నాకు దిగారు. ఉద్రిక్త పరిస్థితి నెలకొననున్న నేపథ్యంలో ఈజ్‌గాం పోలీసులు అక్కడకు చేరుకుని సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎస్పీఎం పొగగొట్టాన్ని కూల్చిన యాజమాన్యం

- భారీ శబ్దంతో భయాందోళనకు గురైన పట్టణవాసులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లులోని పాత బాయిలర్‌కు చెందిన చిమ్నీ (పొగగొట్టం)ని బుధవారం కూల్చివేశారు. యాజమాన్యం మిల్లులోని పాత బాయిలర్‌ను గత కొన్ని రోజులుగా తొలగిస్తోంది. ముంబయికి చెందిన ఒక కాంట్రాక్టర్‌కు దీనిని విక్రయించడంతో సదరు కాంట్రాక్టర్ రెండు నెలలుగా దీనిని తొలగించి సామాగ్రిని ముంబయికి తరలిస్తున్నాడు. బుధవారం సాయంత్రం ఈ బాయిలర్‌కు చెందిన భారీ పొగగొట్టాన్ని రక్షణ సూత్రాలు పాటిస్తూ తొలగించే ప్రక్రియ చేపట్టారు. పొగగొట్టం కింది భాగంలో బ్లాస్టింగ్ చేయగా ఆ భారీ పొగగొట్టం కిందపడడంతో పెద్ద ఎత్తున శబ్దం వచ్చింది. దీనితో మిల్లు సమీపంలోని కాలనీవాసులు ఏం జరిగిందోనని భయాందోళనకు గురయ్యారు. తర్వాత యాజమాన్యమే దానిని కూల్చివేసిందని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థికి ఘన స్వాగతం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం జిల్లా కేంద్రానికి వచ్చిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్ వద్ద నుండి ర్యాలీగా జిల్లా కేంద్రానికి తీసుకువచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో మరోసారి టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో నాయకులను కలుపుకొని పనిచేస్తానని తెలిపారు. ప్రజలు తమ పార్టీతోనే ఉన్నారని ఎన్నో రకాల సంక్షేమ పథకాలు గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మరోసారి అధికారం ఇస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనున్నట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి తనపై విశ్వాసం ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు పాల్గొన్నారు.

ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మందమర్రి

ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యాల సాధనకు తగిన చర్యలు తీసుకోవాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. బుధవారం మందమర్రి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జీఎం ఎ మనోహర్, కార్పొరేట్ జీఎం ఐ అండ్ పిఎం, ఆన్యువల్ ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడు రవికుమార్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యాల సాధనకు తగిన చర్యలు తీసుకోవాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. ఏరియాలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి రవాణా లక్ష్యాలు సాధించడానికి గనుల వారీగా కావాల్సిన యంత్రాలు, యంత్రాల విడి బాగాలు ఇతర అంశాలపై జీఎంలు చర్చించారు. ఓపెన్ కాస్ట్ గనులలో హాల్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్, శాంతిఖని ప్రాజెక్ట్ అధికారి విజయ్ కుమార్, సివిల్ డీజీఎం శ్రీనివాసులు, ఏజీఎం ఈ అండ్ ఎం నాగరాజు పాల్గొన్నారు.

చెన్నూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం డాక్టర్ రాజా రమేష్ హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరి దీవెనలతో ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. మందమర్రి కార్మిక క్షేత్రంలో ఆదరణ ఉన్న ఒక వైద్యుడిగా సేవకుడిగా కార్మికులు అధికారులు కార్మిక పరిసర ప్రాంత ప్రజలు వెంట ఉన్నారని అటు జైపూర్, భీమారం, చెన్నూరు, కోటపల్లి మండలాల్లో రైతులు వారి కుటుంబాలు యువకులు స్థానికేతరుడు అయిన ఎమ్మెల్యే పని తీరుని వ్యతిరేకిస్తూ ప్రవర్తనపై విరక్తి చెంది ఖచ్చితంగా నన్ను ఆదరించి గెలిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నమ్మి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను అని విద్య, వైద్యం, ఉపాధి, రైతాంగానికి, చిరు వ్యాపారస్తులకు ఖచ్చితమైన న్యాయం చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి. రాజయ్య, మందమర్రి మండల అధ్యక్షుడు కడారి జీవన్, భీమారం మండల అధ్యక్షుడు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, హరీష్, తిరుపతి, హరినాథ్ పాల్గొన్నారు.

అర్హులకే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

గృహలక్ష్మి పథకాన్ని అర్హులకే వర్తింపచేయాలని సీపీఐ(ఎం) కాగజ్‌నగర్ డివిజన్ కార్యదర్శి ముంజం ఆనంద్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ పథకం లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకత ఉండాలని సూచించారు. సర్పంచ్‌లు, అధికారపార్టీ నేతలు సూచించిన వారితో జాబితా తయారుచేయడం సరైంది కాదని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పకడ్బందీగా సర్వే నిర్వహించి, అర్హులను ఎంపిక చేయాలని, ఆ జాబితాను పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలలో ప్రదర్శించాలని సూచించారు. అభ్యంతరాలు వస్తే వాటిని కూడా పరిగణనలోనికి తీసుకొని అర్హులను ఎంపిక చేయాలని, లేనిపక్షంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

బస్టాండ్ నిర్మించడంలో విఫలం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

15 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కనీసం సిర్పూర్ మండలకేంద్రంలో బస్టాండు నిర్మించడంలో విఫలమయ్యారని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం బస్టాండ్ నిర్మాణ ప్రాంతంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బస్టాండు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా పేపర్‌కే పరిమితం తప్పా పనులు మాత్రం చేపట్టలేదని విమర్శించారు. ఈ 15ఏండ్లలో ఎమ్మెల్యే చేసిందేమీలేదని, దోచుకోవడం తప్పా ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరలేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డు రవి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, బీఎస్పీ మైనార్టీ కార్యదర్శి సైఫ్, నాయకులు ఇప్ప స్వామి, యాదవ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-దహెగాం

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శశికళ, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, గౌరవ అధ్యక్షుడిగా మధుసుశ్రీ, ఉపాధ్యక్షులుగా లలిత, లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా రజిత, రవీందర్, కోశాధికారిగా శేఖర్, అధికార ప్రతినిధిగా రిజ్వాన, కల్చరల్ సెక్రటరీగా తులసీరాం, శ్రీలత, న్యాయ సలహాదారులుగా జైనద్ది రమేష్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చంద్రయాన్-3 విజయం కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బుధవారం సాయంత్రం చంద్రునిపై రోవర్ విజయవంతంగా దిగాలని జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జమేదార్ బాబా దర్గా లో మైనారిటీలు మొయిన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గణపతి దేవాలయలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాండ్రే విశాల్, నాయకులు ప్రకాష్, జయరాజ్, శ్రీదర్, సత్యనారాయణ, సాయి, వినోద్, శ్రావణ్, ఫణి పాల్గొన్నారు.

స్థానికులకే ఎమ్మెల్యే బీఫాం ఇవ్వాలి

నవతెలంగాణ-రెబ్బెన

స్థానికులకే వివిధ రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే బీఫాంలో అందజేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్ నాయక్ డిమాండ్ చేశారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి అన్ని రాజకీయ పార్టీలు స్థానిక అభ్యర్థులకు అవకాశం కల్పించి న్యాయం చేయాలన్నారు. ఏ రాజకీయ పార్టీనుండైనా స్థానికేతరులకు బీఫా ఇచ్చినట్లయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు స్థానికేతర్లకు ఎమ్మెల్యే అభ్యర్థులను నిలబెట్టినట్లయితే సేవాలాల్ సేన తరపున ఎమ్మెల్యేగా అభ్యర్థిని బరిలో నిలబడి గిరిజన సమాజం సమర్థించే విధంగా అన్ని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా సేవలాల్ సేన ముందుంటుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు వస్రాం నాయక్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధవత్ శివాజీ నాయక్, జర్పుల తిరుపతి, రాథోడ్ అంబాజీనాయక్, అజ్మీర ప్రదీప్, రాథోడ్ రవి, బదావత్ వెంకటి పాల్గొన్నారు

దివ్యాంగులకు బాసటగా ఆసరా పెన్షన్ పెంపు

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న రూ.3 వేల 16 ఆసరా పెన్షన్‌ను రూ.4 వేల 16కు పెంచి దివ్యాంగులకు బాసటగా నిలుస్తోందని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్దిదారులకు పెరిగిన పెన్షన్ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలో ప్రస్తుతం దాదాపు రూ.1.5 కోట్ల అందుతోందనిచడం జరుగుతుందని, పెరిగిన పెన్షన్‌తో దాదాపు రూ.2 కోట్ల ప్రతి నెల లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 12 వేల 336 మందికి ప్రతి నెల ఒక్కొక్కరికి రూ.4 వేల 16 చొప్పున అందించనున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని గోయగాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఉన్నటువంటి సౌకర్యాలపైన ఆరా తీశారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలపైన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించారు. కలెక్టర్ తోపాటు తహసీల్దార్ జమీర్, రెవెన్యూ సిబ్బంది శవంత, వివేక్ ఉన్నారు

ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కెరమెరి

ఓటర్ నమోదుపైన అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జమీర్ అన్నారు బుధవారం ఆయన కార్యాలయంలో కోలా ఆదివాసీ గిరిజనులకు ఓటరు నమోదు పైన వివరించారు. ఓటర్ నమోదుకు 06 అప్లికేషన్ పత్రంలో పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడంలో గ్రామాలలోని యువకులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మాత్రం లక్ష్మణ్‌రావు, భీంరావు పాల్గొన్నారు

అండర్ బ్రిడ్జిలో నిలిచిన వర్షపు నీరు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



రైల్వే అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు నిలవడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. మండలంలోని బారెగూడ శివాపూర్ వెళ్ళే దారిలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం కురిసిన ప్రతీసారి నీరు నిల్వ ఉంటోంది. నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు తప్పనిసరై నీటిగుండానే వెళ్లాల్సి వస్తోంది. బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురియడంతో నీరుచేరి రాకపోకలు నిలిచిపోయాయి.

గైర్హాజరు కాకుండా నిర్ణీత మస్టర్లు పూర్తి చేయాలి

నవతెలంగాణ నస్పూర్

గైర్హాజరు కాకుండా నిర్ణీత మస్టర్లు పూర్తి చేయాలని ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ అన్నారు. బుధవారం ఎస్ఆర్పి-3,3ఏ గనిపై కాన్ఫరెన్స్ హాల్లో గైర్హాజర్ కార్మికులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెంట్ మాట్లాడుతూ విధులకు గైర్హాజరవుతున్న కార్మికులు విధులకు హాజరు కాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్న అనంతరం డ్యూటీ చేయటం వల్ల కలిగే ప్రయోజనాల పట్ల అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ఆర్పి-3,3ఏ సంతోష్ కుమార్, సంక్షేమాధికారి గౌస్ పాషా, పిట్ సెక్రటరీ గోపాల్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కొయవగు గ్రామపంచాయతీలో బుధవారం విద్యుత్ పనులు చేపడుతున్న కార్మికుడు హఫీజ్‌కు షాక్ తగిలి గాయాలపాలయ్యాడు. వీధి దీపాలు ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కిందపడి గాయాల పాలుకావడంతో స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలు కావడంతో స్థానికంగా చికిత్స అందించారు. కార్మికుడి పరిస్థితి నిలకడగా ఉంది.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన ఫజల్ ఖాన్‌తో సహా 50 మంది ఇతర పార్టీల నాయకులు బుధవారం ఖానాపూర్ బీఆర్ఎస్‌లో పార్టీ అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ సమక్షంలో చేరారు. వారికి జాన్సన్ నాయక్ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో పార్టీని గెలిపించడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. తెలంగాణలో కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి బంగారు తెలంగాణ సాధించడానికి కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని సూచించారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మందమర్రి

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మందమర్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ మాట్లాడుతూ సెప్టెంబరులో జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా చెన్నూరు ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా చెన్నూరి విష్ణు మాదిగని నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మందమర్రి మండల ఇన్‌ఛార్జి జీడి సారంగం, కొలిపాక సాంబయ్య, నాయకులు రవి, రాజు, సంజయ్, మదన్, వర్షిత్, లక్ష్మణ్, శంకర్, మని పాల్గొన్నారు.

పోస్ట్‌మెట్రిక్ ఉపకారవేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో అర్హులైన విద్యార్థుల నుంచి పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 31 లోపు తెలంగాణఈపాస్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.